**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 184, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 మంగళవారం,19-12-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్సల వ్యయ పరిమితి రూ.25 లక్షలకు పెంపు

● డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ క్రింద చికిత్సల వ్యయ పరిమితి రూ.25 లక్షలకు పెంపు, మరింత మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్దిదారులకు దిక్సూచిలా పనిచేసే ఆరోగ్యశ్రీయాప్ ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమం, ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడకు వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే ఇలాంటి సందేహాలన్నింటికి వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమానికి నాంది పలుకుతూ.. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి నేడు (18-12-2023, సోమవారం నాడు) లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి వైయస్.జగన్.

● పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో మరిన్ని మెరుగులు దిద్దుతూ.. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి మరింత జీవం పోస్తూ.. ఆరోగ్యశ్రీలో అతిపెద్ద మైలురాయి.

● ఇక నుంచి డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం.
ఇప్పటికే క్యానర్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న వైయస్.జగన్ ప్రభుత్వం.

● ప్రతి ఇంటికి వచ్చి మరింత అవగాహన కల్పిస్తూ.. కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ.

● ఆరోగ్యశ్రీపై మరింత విస్తృతంగా....

నేటి నుంచి (18-12-2023) కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికీ పంపిణీతో పాటు ప్రతి ఇంటిలో కనీసం ఒక్కరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ అయ్యాలా చూడనున్న ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశావర్కర్లు, వాలంటీర్లు, మహిళా పోలీసులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు. తద్వారా 1.48 కోట్ల కుటుంబాలకు మరియు 4.52 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృతంగా అవగాహన.

కొత్త ఫీచర్లతో మెరుగైన ఆరోగ్యశ్రీ కార్డులు. ప్రతికార్డులో క్యూఆర్ కోడ్, లబ్దిదారుని ఫోటో, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్ధిదారుని ఆరోగ్యవివరాలతో ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌తో లాగిన్ అవ్వడం ద్వారా రోగి చేయించుకునే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, తీసుకుంటున్న వైద్యం, చికిత్సలు, డాక్టు సిఫార్సులు, సమీపంలోని ఆసుపత్రులు, ఆ ఆసుపత్రులకు చేరేందుకు గూగుల్ మాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు, ఆరోగ్య మిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు,.. తద్వారా రోగి ఆరోగ్యపరిస్థితులపై డాక్టర్లకు, సిబ్బందికి పూర్తి అవగాహన, మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు సులభతరం.

వైఎస్సార్ ఆరోగ్య ఆసరా...
దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకుని తిరిగి పనుల్లోకి వెళ్లేవరకు వారి జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ.225ల చొప్పున నెలకు రూ.5,000 రెండు నెలలైతే రూ.10,000లు అలా ఎన్ని రోజులైనా డాక్టర్ల సూచన మేరకు ఆరోగ్యఆసరా అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన శ్రీ వైయస్.జగన్ ప్రభుత్వం.

**ఇప్పటి వరకూ 25,27,870 మందికి అందించిన భృతి రూ.1,310 కోట్లు.**

గత ప్రభుత్వానికీ నేటికీ ఆరోగ్యశ్రీలో తేడా....
గత ప్రభుత్వంలో ఏటా సగటున రూ.1,034 కోట్లు కూడా ఖర్చు పెట్టని పరిస్థితి నుంచి...
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా మీద ఏడాదికి రూ.4,100 కోట్లకు పైగా ఖర్చు చేసిన శ్రీ వైయస్.జగన్ ప్రభుత్వం.

క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండా నాలుగున్నర సంవత్సరాల కాలంలో వీటి మీద రూ.1,897 కోట్లు వ్యయం చేసిన శ్రీ వైయస్.జగన్ ప్రభుత్వం.

వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న మొత్తం వ్యయం దాదాపు రూ.32,279 కోట్లు.

డాక్టర్ వైఎస్సార్ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం. ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న ప్రభుత్వం.

కొత్త స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ...
ప్రతి ఇంటికీ వచ్చి మరింత అవగాహన కల్పిస్తూ... కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ.
ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం...
వ్యాధి నివారణ సేవల్లో (ప్రివెంటివ్ హెల్త్ కేర్)లో దేశానికే రోల్ మోడల్‌గా..

గత ప్రభుత్వంలోలా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా.. మీ ఊరిలోనే మీ వద్దనే ఉచిత వైద్యం అందించేలా... దేశంలో ఎక్కడా లేని విధంగా, ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్, ప్రతి మండలానికి కనీసం రెండు పీ.హెచ్.సీలు, ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు, ఒక 104 వాహనంలో అనుసంధానం.. ఒక డాక్టర్ పీహెచ్‌సీలో ఉంటే మరొక డాక్టరు తనకు కేటాయించిన గ్రామాలలోని డా.వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్య సేవలు అందిస్తున్నారు.

కొత్తగా 53,126 వైద్య సిబ్బంది నియామకం, నిరంతరాయంగా ఖాళీల భర్తీ.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశ్యంతో కొత్తగా 53,126 మందికి పైగా వైద్య సిబ్బందిని నియమించిన శ్రీ వైయస్.జగన్ ప్రభుత్వం. సగటున దేశంలోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61 శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4 శాతం మాత్రమే కావడం రాష్ట్రానికే గర్వకారణం.

**జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2.**

ఫేజ్ -2 లో భాగంగా జనవరి 1, 2024 నుంచి ప్రతి వారం గ్రామీణప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు.

ఫ్యామిలీ డాక్టర్ సూచన మేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజ్ క్లినిక్‌లకు మందులు చేరవేసి, అక్కడి నుంచి ఏఎన్ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే డబ్ల్యు.హెచ్.ఓ మరియూ జీఎంపీ ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ఏర్పాటుకు శ్రీకారం.
మందులు అయిపోయిన తర్వాత వాటి కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్‌తో అనుసంధానం చేసి నేరుగా డోర్ డెలివరీ చేసే సదుపాయం.

వైద్య సేవల్లో గతానికీ నేటికీ తేడా...
గత ప్రభుత్వంలో
అరకొరగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు. ప్రాణాలు నిలుపుకోవడానికి ప్రజలు అప్పులు చేయాల్సిన దుస్థితి. క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రత్యేకంగా ఏవిధమైన వెసులుబాటు లేదు. ఆరోగ్యశ్రీ కోసం ఏటా చేసిన వ్యయం కేవలం రూ.1,304 కోట్లు.
1059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్య శ్రీ పరిమితి. మానవతా దృక్పథం లేదు.

ఆరోగ్యశ్రీ కింద నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్య 748 మాత్రమే. ఇక బిల్లుల మాట దేవుడికెరుక.
హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై మెట్రో నగరాల్లో కేన్సర్, గుండె జబ్బులు, చిన్న పిల్లల జబ్బులు వంటి 3 స్పెషాల్టీస్‌లో మాత్రమే 72 ఆసుపత్రులు అందుబాటు.
ఆరోగ్యఆసరా వంటి పథకం లేదు.

అతి స్వల్పంగా అంబులెన్స్ సేవలు.
ప్రాణాప్రాయస్థితిలో ఉన్నా గంటల తరబడి అంబులెన్స్‌ల కోసం చూడాల్సిన దుస్థితి.
మందులు కూడా అరకొరగానే ఆస్పుత్రులలో అందుబాటు. అవీ నాణ్యతలేని మందులు.

గతంలో పేదవారు ఆసుపత్రులకు వెళ్లడానికి రవాణా ఛార్జీలు ఇవ్వాలన్న ఆలోచనే లేదు.
మెడికల్ కాలేజీలు సంఖ్య అంతంత మాత్రమే.
విలేజ్, అర్బన్ హెల్త్ క్లినిక్‌లు ఊసే లేదు.
ఉద్దానం కిడ్నీ బాధితులను పట్టించుకున్న పాపాన పోలేదు. ఏచిన్న జబ్బు వచ్చినా వృద్ధులు, గర్భిణీలు, దివ్యాంగులు సైతం మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి వెళ్లాల్సిన దుస్థితి. తీరా అక్కడికి వెళితే డాక్టర్లు అందుబాటులో ఉంటారో లేదో తెలియని దిక్కుమాలిన స్థితి.
గిరిజన ప్రాంతాల్లో వైద్యం గాలికొదిలేసిన పరిస్థితి. హృద్రోగ బాధితులను పట్టించుకున్న దాఖలాలు శూన్యం.

ప్రస్తుత ప్రభుత్వంలో..
మన ప్రభుత్వంలో వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన చికిత్సలకు ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే తాపత్రయంతో చికిత్స వ్యయ పరిమితి రూ.25 లక్షల వరకు పెంపు.
క్యాన్సర్ వ్యాధికి ఎలాంటి పరిమితి లేకుండా ఉచిత చికిత్స.
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాపై మన ప్రభుత్వంలో ఏడాదికి చేసిన వ్యయం రూ.4,100 కోట్లు.

వైద్యం ఖర్చు రూ.1000 దాటీఇన చికిత్సల వైద్య ప్రక్రియలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేరుస్తూ..
చికిత్సల సంఖ్య 3,257 కి పెంపు.
రాష్ట్ర పరిధిలో ప్రమాదాలకు గురైన ఇతర రాష్ట్రాలకు చెందిన బాధితులకు డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు లేనిప్పటికీ నెట్‌వర్క్ఆస్పత్రుల్లో ఉచితంగా నగదు రహిత చికిత్స.

నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్య 2,304 కి పెంపు.
ఆరోగ్యశ్రీ సేవలు పొందిన వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని తర్వాత ఆసుపత్రులకు క్రమం తప్పకుండా బిల్లుల చెల్లింపు. గత ప్రభుత్వ బకాయిలు రూ.680 కోట్లు కూడా చెల్లించిన శ్రీ వైయస్.జగన్ ప్రభుత్వం.
హైదరాబాద్‌లో 85, బెంగుళూరులో 35, చెన్నైలో 16 ఆసుపత్రులలో 716 ప్రొసీజర్లలో మెరుగైన చికిత్సలు. రాష్ట్రం వెలుపల మొత్తంగా 204 ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు.

వైఎస్సార్ఆరోగ్య ఆసరా ద్వారా రోజుకు రూ.225 చొప్పున నెలకు రూ.5,000 అలా ఎన్నిరోజులైనా డాక్టర్ల సూచన మేరకు ఆరోగ్య ఆసరా అందిస్తూ ఇప్పటివరకు 25,27,870 మందికి రూ.1,310 కోట్ల లబ్ధి.

ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104,108 సేవలు కోసం కొనుగోలు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో కలిపి అందుబాటులో ఉన్న మొత్తం వాహనాలు 2,204.

డబ్ల్యుహెచ్ఓ, జీఎంపీ ప్రమాణాలు కలిగి ఉన్న మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం.
జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల నుంచి ఆస్పత్రులకు రిఫర్ చేసిన వారికి ఆరోగ్యశ్రీ క్రింద ఉచితంగా వైద్యం, ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న అనంతరం వారు తిరిగి ఫాలో అప్ చెకప్ కోసం డాక్టర్ వద్దకు వెళ్లేందుకు రవాణా ఛార్జీల క్రింద రూ.300 చెల్లింపు.
అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో ప్రభుత్వ రంగంలో 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం, ఇప్పటికే 5 కాలేజీలు ప్రారంభం.

రాష్ట్ర వ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా వైద్య సేవలు.

రూ.785 కోట్లతో ఉద్దానం ప్రాంతంలో డాక్టర్ వైఎస్సార్ సుజలధార సురక్షిత మంచినీటి ప్రాజెక్టు, పలాసలో కిడ్నీ రీసెర్చ్ మరియూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు.
గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయగూడెం, దోర్నాలలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణం. పాడేరు, పార్వతీపురం, నర్సీపట్నం గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు.
తిరుపతి (పిల్లల హార్ట్ సెంటర్), కడప (మానసిక ఆరోగ్య కేంద్రం), పలాస (కిడ్నీ సెంటర్)లలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు.

హృద్రోగ బాధితుల కోసం విశాఖపట్నం, గుంటూరు, కర్నూలులలో 3 వైద్య హబ్‌లు.. గుంటూరు, కర్నూలు, విశాఖపట్నం, కడప, కాకినాడ, అనంతపురంలో 6 క్యాన్సర్ కేర్ సెంటర్లు ఏర్పాటు దిశగా అడుగులు.

వైద్య రంగంలో కేవలం సంస్కరణపై ఈ 55 నెలల్లో శ్రీ వైయస్.జగన్ ప్రభుత్వం చేసిన, చేస్తున్న మొత్తం వ్యయం దాదాపు. రూ.32,279 కోట్లు.

## డీజీపీ డిస్క్ అవార్డుల ప్రధానం: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి



**● రాష్ట్ర వ్యాప్తంగా శాంతిభద్రతల విభాగం లో 2022లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ నుండి అడిషనల్ డీజీ స్థాయి అధికారులకు డీజీపీ డిస్క్ అవార్డుల ప్రధానం: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి**

**రాజధాని వార్తలు, మంగళగిరి:** డిజిపి కార్యాలయం: రాష్ట్రవ్యాప్తంగా 2022లో క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల విభాగంతో పాటు దిశ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా ఎస్పీలు, డిఐజిలు, ఐజి లు, అడిషనల్ డిజి లను గుర్తించి వారు అందించిన సేవల అర్హత అదరంగా 65 మందికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డిస్క్ అవార్డులను మెడల్స్ ను ఈ రోజు మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి గారు ప్రధానం చేయడం జరిగింది. 15 మంది ఎస్పీలు గోల్డ్ మెడల్, 56 మంది కానిస్టేబుల్ నుండి ఐపిఎస్ లు సిల్వర్ మేడల్స్, 05 మంది డిఎస్పీలు,ఏఎస్ఐ లు బ్రోంజ్ మేడల్స్ ను డిజిపి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

సత్ఫలితాలు ఇస్తున్న కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్:
కన్విక్షన్ బేస్ పోలింగ్ విధానాన్ని గత సంవత్సరం(2022) జూన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈ విధానం ద్వారా ప్రతి ఒక్క యూనిట్ అధికారి సిపి/ఎస్పీ తమ పరిధిలోని అత్యంత ముఖ్యమైన ఐదు/ఆరు కేసులు తమ పర్యవేక్షణలో ప్రతిరోజు షెడ్యూల్ మేరకు కోర్టులో జరుగుతున్న కేసు ట్రైల్ పురోగతిపై సమీక్ష నిర్వహించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా ఈ సంవత్సరం తీవ్రమైన నేరాల నమోదు శాతంలో గణనీయంగా అదుపు చేయడం జరిగింది. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని గత సంవత్సరం(2022) నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈ విధానం ద్వారా నేరాల తీవ్రత ఆధారంగా గత సంవత్సరంలో గుర్తించిన 165 కేసుల్లో న్యాయస్థానాలలో విచారణ ప్రక్రియ పూర్తి చేసుకొని నూటికి 100% శాతం నిందితులకు శిక్షలు విధించిన కోర్టులు.

అదేవిధంగా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలైన అవినీతి నిరోధక శాఖ, సిఐడి, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఇంటలిజెన్స్, ఏపిఎస్‌పి బెటాలియన్స్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో(ఎస్ఈబి) విభాగాలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది వివరాలను సేకరించడం జరుగుతుంది. త్వరలోనే వారికి కూడా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డిస్క్ అవార్డులను అందించడం జరుగుతుంది. క్షేత్రస్థాయిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ప్రోత్సాహకరంగా ఉండేందుకే ఈ అవార్డులను అందించడం జరుగుతుంది. వారు చేస్తున్న సేవలను గుర్తించి ఈ మెడల్స్ అందించడం ద్వారా మరింత ఉత్సాహంతో వారు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహద పడుతుంది.



**రైతులకు** వార్షిక మొత్తం ఇంకా చెల్లించలేదని గ్రహించడం విడ్డూరంగా ఉంది. రాజధాని అమరావతి నిర్మాణానికి ఇచ్చిన భూములకు ప్రతిఫలంగా అమరావతి రైతులకు గత 8 సంవత్సరాలుగా వారి వార్షికాదాయం చెల్లించారని మీకు తెలుసు. కానీ ఈ సంవత్సరం ఇంకా చెల్లించలేదు. ప్రభుత్వం 2023 ఏప్రిల్ లేదా మే నెలల్లో చెల్లించాల్సి ఉంది. కానీ నేటికీ చెల్లించలేదు. ప్రభుత్వం వీలైనంత త్వరగా చెల్లిస్తారని ఆశిస్తున్నాను.

- ఎడిటర్, రాజధాని వార్తలు

# ఇస్లామ్ అంటే టెర్రరిజం కాదు

ఇప్పుడు ప్రపంచం మొత్తం మీద ఓ చర్చ చాలా ఆసక్తికరంగా జరుగుతుంది. అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్పై జరిగిన సెప్టెంబర్ 11 దాడుల తర్వాత ఈ చర్చకు ఇస్లామ్ కేంద్ర బిందువయ్యింది. దాదాపు అన్ని అన్యమతాలకు చెందిన వారిలోనూ ఇస్లామ్ పట్ల అనేక అనుమానాలు నెలకొన్నాయి. ముస్లింలు హింసావాదులా? అసలు ఇస్లామ్ అంటే ఏమిటి?అనే ప్రశ్నలు జగత్తులో ఊహాగానాలు చేస్తున్నాయి. ఇలాంటి అసహజమైన, అసాంఘీకమైన వాతావరణం నెలకొనడంలో పాశ్చాత్య మీడియా, హిందూత్వ మీడియా ప్రముఖ పాత్ర వహించిందనటంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇలాంటి విషయాలను విశ్లేషించుకునేందుకు ఇస్లామ్ వాస్తవిక రూపాన్ని తెల్సుకోవాల్సిన అవసరం వుంది. టెర్రరిజం స్వరూప స్వభావాలను అవగాహన చేసుకోవాల్సి వుంది.

నిజానికి ఇస్లామ్ ఓ మతం కాదు. జీవన మార్గం. ఇస్లామ్ అంటేనే శాంతి, సన్మార్గం, దైవానికి కట్టుబడి వుండటం అనే అర్థాలు వస్తాయి. అశాంతి నిండిన మనసుల్లో, సమాజాల్లో ఇస్లామ్ శాంతిని స్థాపించటానికి వచ్చింది. హింసకు నిలయమైన వ్యవస్థలో అహింసను ప్రేరేపించటానికి వచ్చింది. ఇస్లామ్ మానవులందరి మధ్య ప్రేమను పంచటానికి వచ్చింది. అంతేకాని అన్యమతస్థులపై కత్తులు దూయటానికి రాలేదు. ప్రాథమికంగా ఇస్లామ్ మానవులంతా పరస్పరం సోదరులేనని బోధిస్తుంది. ఏ కులానికి, మతానికి, ప్రాంతానికి, భాషకు చెందినవారైనా అందరూ ఒక్కటేనన్న విశ్వజనీన భావనను మానవ హృదయాల్లో నాటుతుంది. పవిత్ర ఖుర్ఆన్లో ఓ చోట.

"మానవులారా నిస్సందేహంగా మేము మిమ్మల్ని ఒకే జంట ద్వారా సృష్టించాము" అని వుంది. దీనిని బట్టి మనకు తెలిసేదేమంటే దివ్యఖుర్ఆన్పై విశ్వాసమున్న ప్రతి విశ్వాసి సర్వమానవులపై ప్రేమను కలిగి వుండటం, మానవులంతా ఒకటేనన్న భావన కలిగి వుండటం తప్పనిసరి అవుతుంది. అంతేకాదు ఇస్లామ్ మానవాళిలో గొప్ప ప్రజాస్వామ్య, లౌకిక దృక్పథానికి పునాదులు వేసింది. అన్యమతస్థులపై దాడులు చేయటానికి ఇస్లాం అంగీకరించదు.ఇస్లామ్ అంటే టెర్రరిజం కాదు.ఇస్లాం అంటే శాంతి

ఆ సర్వ సృష్టికర్త ప్రసాదితమైన ప్రకృతి సర్వమానవుల పట్ల సమభావాన్ని కలిగి వున్నప్పుడు ఎవరిపట్లనైనా ద్వేషాన్ని కలిగి వుండే అధికారం మనిషికి ఎవరిచ్చారు? సత్యం ఆధారంగా తప్ప ఏ ప్రాణాన్ని హతమార్చరాదని ఆయన పవిత్ర గ్రంథం ఖుర్ఆన్లో బోధిస్తున్నప్పుడు జాతి పేరుతోనో, కులం పేరుతోనో, మతం పేరుతోనో, భాష లేదా ప్రాంతం పేరుతోనో హతమార్చే అధికారం ఎవరికీలేదు. మక్కావాసుల చేత అతిక్రూరంగా అవమానించబడ్డ, హింసించబడ్డ మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారిపై ప్రేమను కురిపించారు. చివరికి తనకు అత్యంత ప్రియమైన బాబాయిని చంపి ఆయన కాలేయాన్ని నమిలిన వారిని సైతం తనకు దొరికినప్పుడు అన్ని అధికారాలు వున్నప్పటికీ క్షమించి వదిలేశారు. ఆయన ఈ క్షమాగుణమే, ప్రేమ మార్గమే మొత్తం అరబ్బు ఖండాన్ని జయించింది. ఆయన (స) సహచరులు సక్రమమైన మార్గంలో నడిచారు కనుకే సూర్య కిరణాలు తాకిన ప్రతి నేలను ఇస్లాం కిరణాలు స్పృశించగలిగాయి. ఖలీఫాల కాలంలో ఏదైనా ఒక కాలిబాట ముళ్ళు, రాళ్లూ, రప్పలు లేకుండా శుభ్రంగా వుంటే ఆ దారి వెంట నడిచే యూదులు, క్రైస్తవులు ఇది ముస్లింలు చేసిన పనేనని, బాటసారులకు అసౌకర్యం కలగకుండా వారు మాత్రమే



ఇలాంటి సేవలు చేస్తారని అనుకునేవారు. ఈ రోజు ఎక్కడ బాంబు పేలినా, ఎక్కడ విమానం కూలినా ముస్లింలనే దోషులుగా చూపుతున్నారు. దీనికి కారణం ముస్లింలను పీడనకు గురి చేస్తున్న వారు కావచ్చు లేదా పీడనకు ప్రతిఘటనగా హింసే ఆయుధంగా మలుచుకున్న దారి తప్పిన టెర్రరిజమే కారణం కావచ్చు. కారణాలు ఏవైనా నష్టపోతుంది మాత్రం సామాన్య ప్రజానీకం

సమాజంలో ముస్లిమ్ ప్రవర్తన ఏవిధంగా వుండాలో మహా ప్రవక్త ముహమ్మద్ (స) వివరించారు.

"నీ పై దౌర్జన్యానికి పాల్పడిన వారిని క్షమించు, నీ పట్ల చెడుగా వ్యవహరించే వారి పట్ల మంచిగా వ్యవహరించు."

మక్కాలో దౌర్జన్యపరుల దౌర్జన్యం శ్రుతి మించినపుడు కూడా ప్రవక్త(స) సహనాన్నే బోధించారు.

"ఓ అలీ యాసిర్ (యాసిర్ సంతానమా) సహనం వహించండి. నిస్సందేహంగా మీ నివాసం స్వర్గం."

మహాప్రవక్త (స) అనుసరించిన ఈ విధానం ప్రవక్త (స) సహనశీలతను, దూరదృష్టిని, బుద్ధి కుశలతను, సందేశ వ్యాప్తి పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది.ఇస్లామ్కున్న ఈ స్వభావాన్ని అర్థం చేసుకోవడంలోనే నేడు ముస్లింలు విఫలమౌతున్నారు. ఈ వైఫల్యం లోంచే కొంతమంది దారితప్పిన యువకులు నిరాశా నిస్పృహలకు గురౌతున్నారు. ఇది సరియైన విధానం కాదు. "మలినాన్ని మలినంతో శుద్ధి పరచలేము" – మహా ప్రవక్త ముహమ్మద్ (స)

పై మాటను బట్టి మనకర్థమయ్యే విషయం ఇస్లామ్ ద్వేషానికి సమాధానం ద్వేషం కాదని చెప్తుంది. ఇస్లామ్ ప్రేమను నిర్మిస్తుంది. అనాథల పట్ల, వితంతువుల పట్ల, పొరుగువారి పట్ల, చివరికి మహా శక్తివంతుడైన దైవం పట్ల అవ్యాజ్యమైన ప్రేమను కలిగివుండేలా మానవుడ్ని సంస్కరిస్తుంది. ఇస్లామ్లో నిగూఢమైన ఈ అనంతమైన శక్తి ముందు కత్తికట్టిన ఎన్నో కరవాలాలు కూలిపోయాయి. ఎన్నో సామ్రాజ్యాలు తలలు వంచాయి.

అపారశక్తివంతమైన మంగోలియన్ సైనిక శక్తి సైతం ముస్లిమ్లపై దాడి చేసి లక్షలమందిని హతమార్చగలిగింది కాని ఇస్లామ్ నైతిక శక్తి ముందు ఓడిపోయి వినయంతో ఇస్లాం స్వీకరించింది. శాంతి, ప్రేమ, సహనం, సేవ, సౌశీల్యం అనే పునాదులపైనే ఇస్లాం సౌధం నిలబడి వుంది. అంతేకాని హింస, ద్వేషం, టెర్రరిజం అనే మతిమాలిన విషయాలపై కాదు. పరివార్, అమెరికా, ఇజ్రాయెల్ ఉగ్రవాదాలకు సమాధానం ఉగ్రవాదం కాదు. కానేరదు.

– కవి కరీముల్లా

## బాయిలర్ అటెండెంట్స్ పరీక్షలు- 2023కు

## అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**రాజధాని వార్తలు, అమరావతి:**

- www.ap.gov.in వెబ్ సైట్ లో పూర్తి సమాచారం
- పరీక్షలకు సంబంధించిన తేదీలు, పరీక్షల సెంటర్ తదితర అంశాలు త్వరలో వెల్లడి
- పూర్తి చేసిన దరఖాస్తులను పంపేందుకు 8 జనవరి, 2024 సాయంత్రం 5 గంటల వరకు గడువు
- బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఛైర్మన్ మరియు బాయిలర్ల డైరెక్టర్

బాయిలర్ అటెండెంట్ రూల్స్, 2011 ప్రకారం 2024 మార్చి / ఏప్రిల్ లో నిర్వహించబడే బాయిలర్ అటెండెంట్ మొదటి, రెండవ తరగతి పరీక్షల కోసం అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఛైర్మన్ మరియు బాయిలర్ల డైరెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించిన తేదీలు, పరీక్షల సెంటర్ తదితర అంశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. అర్హతలు, అనుభవం, వయస్సు, ఇతర సమాచారం కోసం www.ap.gov.in వెబ్ సైట్ సందర్శించాలని తెలిపారు.

దరఖాస్తులు,ఇతర వివరాలు సంబంధిత వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను 8 జనవరి, 2024 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడతాయని ప్రకటనలో పేర్కొన్నారు.

అదే విధంగా దరఖాస్తుదారులు ఎవరైనా 12 ఫిబ్రవరి 2021న జారీ చేసిన బి3/502/2021 ప్రకటనకు అనుగుణంగా దరఖాస్తు చేసుకున్నట్లైతే మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఛైర్మన్ మరియు బాయిలర్ల డైరెక్టర్ స్పష్టం చేశారు.

## సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు

**రాజధాని వార్తలు, అమరావతి:** దాదాపు పాతికేళ్ళుగా ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్న ఎంపీడీవోల సీనియారిటీ సమస్యలు పరిష్కరించి, కొత్తగా 51 డీఎల్డీవో పోస్టులు మంజూరు చేసి 250 మందికి పైగా ప్రమోషన్లు కల్పించినందుకు, కొత్తగా ఏర్పాటుచేసిన 26 డివిజన్లలో 26 డీఎల్డీవో పోస్టులు మంజూరు చేయాలని కోరగా అంగీకరించి, క్యాబినెట్లో ఆమోదముద్ర తెలిపిన ప్రభుత్వం.

ఏపీజీఎఫ్ ఛైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన గ్రూప్ 1 అధికారుల సంఘం నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మహేష్, భార్గవి తదితరులు.

2bhk Apartments at just INR 35lakhs in Mangalagiri area. Call, 9440662699

# విద్యయే ఎనలేని సంపద..

- **మహానటి సావిత్రి జయంత్యుత్సవ కార్యక్రమంలో ఏపి మీడియా అకాడమి చైర్మన్ కొమ్మినేని**

**రాజధాని వార్తలు,** బాపట్ల జిల్లా, రేపల్లి మండలం, వడ్డివారిపాలెం: విద్యయే ఎనలేని సంపద అనే గొప్ప ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా సంస్కరణలు అమలు చేస్తున్నారని ఏపీ మీడియా అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు చెప్పారు. బాపట్ల జిల్లా వడ్డివారిపాలెంలోని సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మహానటి సావిత్రి జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీమతి సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బృందం, ఆంధ్రప్రదేశ్ మహానటి సావిత్రి కళాపీఠం, గ్రామస్తులు మరియు పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ కొమ్మినేని మాట్లాడుతూ మహానటి సావిత్రి స్థాపించిన ఈ పాఠశాలలో ఆమె జయంతి వేడుకలో పాల్గొనడం అదృష్టమన్నారు.

హిమాలయ శిఖరం లాంటి మహానటి సావిత్రి ఆనాడే స్థాపించిన పాఠశాల ప్రస్తుతం అభివృద్ధి లో నాడు నేడు తో మరింత ద్విగుణీకృతం కావడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. జగనన్న అమలుపరుస్తున్న సంస్కరణలకు నిలయంగా , ఆదర్శంగా మహానటి సావిత్రమ్మ విద్యాలయం నిలుస్తుంది అన్నారు. మౌలిక వసతులు కల్పన, పరిసరాల పరిశుభ్రత, క్రమశిక్షణతో కూడిన మెరుగైన విద్య అందించడం ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు.

జగనన్న ఇంతటి ఉన్నత విద్యా సంస్కరణలు అమలు చేస్తుంటే ప్రతి పక్షాలు జీర్ణించుకోలేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న జగన్ మోహన్ రెడ్డి కి ఎవరూ సాటి రారని పేర్కొన్నారు. సావిత్రి పాఠశాల మరింత అభివృద్ధి చెందే అవకాశాలను మెరుగు పరిచేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని కొమ్మినేని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కళాపీఠం కొమ్మినేని గజమాలతో దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కళాపీఠం జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా మహానటి సావిత్రి కళా పీఠం హై స్కూల్ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న చాలా సిబ్బందిని, పూర్వ విద్యార్థులను మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని చేతుల మీదుగా ఘనంగా సత్కరించింది . సన్మానం అందుకున్న వారిలో ఏపీ మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, ప్రధానోపాధ్యాయిని మాధవి, సుజాత టీచర్, గ్రామ ప్రథమ పౌరులు వడ్డీ శ్రీనివాసరావు వడ్డి సునీత– శ్రీనివాసరావు దంపతులు, వడ్డి లక్ష్మోజి వడ్డి హనుమంతరావు, తులం రమణ(చంటి ) పూర్వ విద్యార్థులు గరికపాటి అంకమ్మ, తిరుపతి వెంకయ్య, వారి మిత్ర బృందం, బడే ప్రభాకర్, సీనియర్ జర్నలిస్టు సింహాద్రి కృష్ణ ప్రసాద్, లేబాక నాగేశ్వరావు, లోవరాజు తదితరులు ఉన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాధవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత కొమ్మినేని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. మహానటి సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

2bhk Apartments at just INR 35lakhs in Mangalagiri area. Call 9440662699

**కాఫీవిత్..కవి షేక్ కరీముల్లా అబాబీలు..640.**

కవి కరీముల్లా ఏ ముహూర్తంలో అబాబీల(లఘు కవితా ప్రక్రియ) కు శ్రీకారం చుట్టారో కానీ,యువకవులు / వర్ధమాన కవులు చాలామంది అబాబీలు రాస్తున్నారు.ఏ కవిత్వమైనా, కవితా ప్రక్రియ అయి నా తాత్విక భూమిక లేనిదే మనజాలదు..అబాబీల కు బలమైన తాత్విక పునాది వుంది.కరీముల్లా రాసిన ఈ అబాబీ ఒక్కటి చాలు వీటి తాత్వికత ను అంచనావేయడానికి.!!

దేహ ధాతువులన్నీ
కాసింత మట్టే కదా!
దుమ్ము, ధూళి,చెత్త
కరీము..!

నిర్మాణమేదైనా నిర్యాణం తప్పదు" మనిషి మట్టిలోంచి వచ్చాడుచివరకు ఆ మట్టిలోనే కలుస్తాడు.మనిషి దేహంలోని ధాతువులన్నీ మట్టి తో నిర్మితమైనవే.

దుమ్మూ,ధూళి,చెత్త పదార్థమే దైనా అన్నీ మట్టినిర్మితాలే..నిర్మాణం ఏదైనా...
నిర్యాణం మాత్రం అనివార్యం.శాశ్వతం కాని జీవితంకోసం ఈ మనిషి ఎంత పాకులాడుతాడు?
ఎన్ని తప్పులు చేస్తాడు? ఎంత స్వార్థంగా వ్యవహరిస్తాడు? నిజం తెలుసుకొని మసలుకుంటే ఈ మనిషి నిజంగా అమరుడవుతాడు..!!

– ఎ.రజాహుస్సేన్..!!

ATTENTION NRI's
We understand your insurence needs at home
Call for your Insurence Needs
Naveen: 9008640610



## సోలార్ వెలుగులు...

**రాజధాని వార్తలు, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ లైట్లు వెలగబోతున్నాయి. సుమారు 6,490 ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాల్లో సోలార్ కనెక్షన్లు ఇవ్వబోతున్నారు. ఇందుకోసం విద్యాశాఖ అనుమతులిచ్చింది. జిల్లాపరిషత్, మండల పరిషత్ , మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లో సోలార్ ప్యానెళ్లను అమర్చుతారు.

ఇందుకోసం 2023-24 సంవత్సరానికి గాను గ్రామీణాభివద్ధి కోసం నాబార్డ్ నుంచి రూ.289.25 కోట్లను రుణంగా తీసుకుంటోంది. మోడల్, కేంద్రీయ విద్యాలయాల్లో 10 కిలోవాట్లు, జెడ్పీహెచ్, ఎంపీపీ స్కూళ్లలో 5 కిలోవాట్ల సోలార్ జనరేటింగ్ పానెళ్లను అమర్చుతారు. కిలోవాట్ సౌరవిద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సుమారు రూ. 1 లక్ష ఖర్చవుతుందని అంచనా వేశారు. పాఠశాలలు ఉపయోగించుకోగా, మిగిలిన విద్యుత్ ను డిస్కంలకు అమ్ముతారు.

బీఆర్ ఎస్ ప్రభుత్వం మన ఊరు- మన బడి కార్యక్రమం నిర్వహించింది. దీనిలో భాగంగా 11 జిల్లాల్లోని 1,521 స్కూళ్లలో 2 కిలోవాట్ల సోలార్ ప్యానెళ్లను రూ. 32 కోట్లతో ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అవి 3,072కిలోవాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. దీంతో తెలంగాణలో విద్యుత్ బిల్లులు 50 శాతం తగ్గే అవకాశం ఉంది.

## సీఎం క్యాంపు ఆఫీసు ?

మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ లోని వివేకానంద బ్లాక్ ను సీఎం క్యాంపు ఆఫీసుగా చేసుకునే అవకాశం ఎంత వరకు ఉందో త్వరలో తెలియనుంది. 30 ఎకరాల్లో విస్తరించిన ఈ భవనాల్లో మంజీర, గోదావరి, వివేకానంద బ్లాకులు ఉన్నాయి. ప్రస్తుతం వివేకానంద బ్లాకును యోగా క్లాసులు, జిమ్ నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ బ్లాకును పంచాయతీ రాజ్ , రూరల్ డెవలప్ మెంట్ మంత్రి సీతక్క, సీనియర్ అధికారులతో కలసి సందర్శించారు. ఇందులో రెండు ఫ్లోర్లు పెద్ద హాల్స్ , రూములు ఉన్నాయి. క్యాంపు ఆఫీసుగా వినియోగించుకునేందుకు సాధ్యాసాధ్యాలను, మరీ ముఖ్యంగా సెక్యూరిటీ పై అభిప్రాయాలను తెలపాల్సిందిగా ఆయన అధికారులను కోరారు. జూబ్లీ హిల్స్ లోని పెద్దమ్మతల్లి గుడికి దగ్గరగా ఉన్న ఆయన సొంత ఇంటికి కూడా %వీజ=ు=ణ% దగ్గరగా ఉండటం ఒక కారణం. ఈ భవనం పక్కనే మెగాస్టార్ చిరంజీవి ఇల్లు కూడా ఉంది.

rajadhanivartalu.com
9440662699

## రైతాంగాన్ని ఆదుకోండి

■ పంట నష్టం అంచనకు వచ్చిన కేంద్ర బృందానికి టీడీపీ నేతల వినతి

మిచౌంగ్ తుపాను ధాటికి రాష్ట్రంలో జరిగిన పంట నష్టం అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలో పర్యటించింది. వర్షాలకు తడిచిపోయిన పంటను పరిశీలించారు. రైతుల్ని ఆదుకోవడంలో అధికారులు ఉదారంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ నేతలు కోరారు. ఈ మేరకు కేంద్ర బృందాన్ని కలిసి వినతిపత్రం అందించారు. దెబ్బతిన్న పంటలను దగ్గరుండి అధికారులకు చూపించారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకోవాలని విన్నవించారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, నియోజవర్గ ఇంచార్జ్‌లు దెబ్బతిన్న పంటలను చూపించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, తంగిరాల సౌమ్య, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేముల శివాజీ తదితరులు పాల్గొన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లిలో పర్యటించిన కేంద్ర బృందాన్ని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ వేగేశన నరేంద్ర ఆధ్వర్యంలో పంటలను చూపించారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని, మీరైనా రైతాంగాన్ని కాపాడాలని వినతిపత్రం అందజేశారు.

# వారికిచ్చిన హామీలు నెరవేర్చకుంటే ...

**■ అంగన్ వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించి, వారికిచ్చిన హామీలు నెరవేర్చకుంటే జగన్ రెడ్డి మహాశక్తుల్లా మారిన మహిళాగ్రహాన్ని చవిచూస్తాడు**

■ జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ అంగన్ వాడీ సిబ్బంది రోడ్డెక్కితే వైసీపీనేతలు ఒళ్లు కొవ్వెక్కి పిచ్చికూతలు కూస్తున్నారు.

■ బొబ్బిలి వైసీపీ ఎమ్మెల్యే చిన అప్పలనాయుడు అంగన్ వాడీ సిబ్బందిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి నోరు విప్పాలి.

■ అప్పల నాయుడు తప్పు ఒప్పుకొని తక్షణమే అంగన్ వాడీ సిబ్బందికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేకుంటే అంగన్ వాడీ సిబ్బందితో అప్పల నాయుడు ఇల్లు ముట్టడించి అతనికి బుద్ధిచెబుతాం.

■ చంద్రబాబు అంగన్ వాడీ సిబ్బంది జీతాలు పెంచితే జగన్ రెడ్డి తానేదో వారిని ఉద్ధరించినట్టు నిస్సిగ్గుగా సాక్షి మీడియాలో ప్రచారం చేసుకుంటున్నాడు.

■ ముఖ్యమంత్రికి వాస్తవాలు తెలియాలంటే టీడీపీప్రభుత్వం 2018లో ఇచ్చిన జీవోనెం-18 చూడాలి.

■ అంగన్ వాడీ కార్యకర్తల జీతాన్ని రూ.4,200 నుంచి రూ.10,500లకు హెల్పర్ల జీతాన్ని రూ.2,950 నుంచి రూ.6 వేలకు పెంచింది చంద్రబాబే.

■ జగన్ రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో అంగన్ వాడీ సిబ్బందికి ముష్టి వేసినట్టు రూ.1000లు పెంచి, వారిపై ఎన్నడూ లేనంత పనిభారం మోపాడు.

■ ఆచంట సునీత (టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రాసాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు)

మంగళగిరి: అంగన్ వాడీ సిబ్బంది నిరవధిక సమ్మెకు టీడీపీ అంగన్ వాడీ, ట్రేడ్ యూనియన్ విభాగాలు సంపూర్ణ మద్ధతు ప్రకటించాయని, జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవే ర్చాలని డిమాండ్ చేస్తూ, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్ వాడీ సిబ్బంది గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారని, కానీ ఏనాడూ జగన్ రెడ్డి వారి ఆవేదనను పట్టించుకున్న పాపాన పోలేదని టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రాసాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత తెలి పారు.

" తాను అధికారంలోకి రాగానే తెలంగాణ కంటే మిన్నగా అంగన్ వాడీ సిబ్బంది జీతాలు పెంచుతానని, రిటైర్మెంట్ ప్రయోజనాలతో పాటు ఇతర బెనిఫిట్స్ అన్నీ అందిస్తానని జగన్ రెడ్డి బూటకపు హామీలిచ్చాడు. కానీ ఈ నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డిగానీ, సంబంధిత శాఖా మంత్రిగానీ ఒక్కరోజు కూడా అంగన్ వాడీ సిబ్బందితో మాట్లాడింది లేదు. ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి తమకు తీరని అన్యాయం చేశారన్న ఆగ్రహంతోనే అంగన్ వాడీ సిబ్బంది రోడ్డెక్కారు.

ప్రజల సొమ్ము తిని ఒళ్లు కొవ్వెక్కి అంగన్ వాడీ సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ ఎమ్మెల్యే చిన అప్పల నాయుడు తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలి. లేకుంటే అతని ఇంటిని ముట్టడించి, తగిన విధంగా బుద్ధిచెబుతాం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షా20వేల మంది అంగన్ వాడీ సిబ్బంది 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడితే, ఈ ప్రభుత్వం, మంత్రులు, వైసీపీఎమ్మెల్యేలు పిచ్చికూతలు కూస్తున్నారు. అంగన్ వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించకుండా, వారిసమస్యలపై దృష్టి సారించకుండా ఒళ్లు బలిసి రోడ్లెక్కారని నోరుపారేసుకుంటున్నారు. బొబ్బి లి వైసీపీ ఎమ్మెల్యే చిన అప్పలనాయుడు అంగన్ వాడీ సిబ్బందిని ఉద్దేశిం చి చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజానికే మాయని మచ్చ. ఒళ్లు బలిసింది కష్టపడి పని చేసే అంగన్ వాడీ సిబ్బందికి కాదు.. ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యే లకేనని వారు తెలుసుకోవాలి. ప్రజలసొమ్ము తిని ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడుతున్న చిన అప్పలనాయుడు లాంటి వైసీపీ ప్రజాప్రతినిధులు, మంత్రులందరికీ అంగన్ వాడీ సిబ్బంది తగిన బుద్ధి చెప్పి తీరతారు. అప్పల నాయుడు తక్షణమే అంగన్ వాడీ సిబ్బందికి క్షమాపణ చెప్పకపోతే ఆయన ఇంటిని ముట్టడించి, ఆయనకు అంగన్ వాడీ విభాగం సత్తా ఏమిటో చూపిస్తాం.

అంగన్ వాడీ కార్యకర్తలు.. హెల్పర్ల జీతాలను చంద్రబాబు రూ.4,200 నుంచి రూ.10వేలకు, రూ.2,950 నుంచి రూ.6వేలకు పెంచితే.. తానేదో వారిని ఉద్ధరించినట్టు సాక్షి మీడియాలో జగన్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నాడు ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి, పరదాల తొలగించి అంగన్ వాడీ సిబ్బంది ఆవేదన ఏమిటో తెలుసుకుంటే వారి కష్టాలు ఏమిటో తెలుస్తాయి. కలెక్టరేట్లు, ఎమ్మార్వో కార్యాలయాల ముందు ఎండను లెక్కచేయ కుండా పసిపిల్లలతో సమ్మె చేస్తున్నవారితో మాట్లాడితే ఈ ముఖ్యమంత్రికి తాను వారికేం చేశాడో, ఎంత వంచించాడో తెలుస్తుంది. జగన్ రెడ్డి తానే అంగన్ వాడీ సిబ్బంది జీతాలు పెంచినట్టు తన అవినీతిపత్రిక సాక్షిలో విషప్రచారం చేసుకుంటు న్నాడు. స్త్రీ శిశు సంక్షేమ శాఖపై జగన్ రెడ్డి సమీక్ష చేస్తే ఆయనకు వాస్తవాలు బోధపడతాయి. రూ.4200 ఉన్న అంగన్ వాడీ కార్యకర్తల జీతాల్ని రూ.10,500 లకు పెంచింది చంద్రబాబునాయుడు కాదా? రూ.2950లు జీతం తీసుకుంటున్న అంగన్ వాడీ హెల్పర్ల జీతాన్ని రూ.6వేలకు పెంచింది టీడీపీప్రభుత్వం కాదా? జగన్ రెడ్డికి వాస్తవాలు తెలియకపోతే టీడీపీప్రభుత్వం 2018లో ఇచ్చిన జీవో నెం-18ను ఆయన ముందు ఉంచుతాం. అంగన్ వాడీ కార్యకర్తల జీతం చంద్రబా బు రూ.10,500లకు పెంచితే జగన్ రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో వాళ్లకు రూ.1000ల ముష్టి వేసి, అంతా తానే ఉద్ధరించానని సిగ్గులేకుండా ప్రచారం చేసు కుంటున్నాడు. అంగన్ వాడీ సిబ్బందిని మోసగించడం జగన్ రెడ్డి తరం కాదు.


అంగన్ వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహారం అందించలేని అసమర్థుడు జగన్ రెడ్డి

అంగన్ వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చని జగన్ రెడ్డి.. చివరకు వారిపై ఎన్నడూలేనంతగా పనిభారం మోపాడు. అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ కు అవసరమైన నిధులుకూడా ఇవ్వకుండా వారిని వేధిస్తున్నాడు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవీ ఇవ్వకుండా రోడ్డునపడేట్టు చేశాడు. టీడీపీ ప్రభుత్వం అంగన్ వాడీ సిబ్బందికి అన్ని రకాల పథకాలు అందిస్తే, జగన్ రెడ్డి వాటన్నింటినీ ఎత్తేసి కేవలం రూ.1000లు పెంచి ఉద్ధరించానని చెప్పుకుంటు న్నాడు. కనీసం అంగన్ వాడీ సిబ్బందికి ప్రయాణభత్యం కూడా ఇవ్వకుండా వారిని నిత్యం సమీక్షల పేరుతో వేధిస్తున్నారు. అంగన్ వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహారపదార్థాలు కూడా అందించలేని దుస్థితిలో ఈ ముఖ్యమంత్రి ఉన్నాడు. ఈ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలకు అందిస్తున్న ఆహారంలో పాము కళేబరాలున్న ఖర్జూరాలు, పురుగులుపట్టిన బియ్యం, రాగిపిండి, కుళ్లిపోయిన గుడ్లు, కాలపరిమితి ముగిసిన పాలప్యాకెట్లు ఇవీ. ఇలాంటి ఆహారం తిని చిన్నారులు.. మహిళలు బతకాలా అని జగన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం.

పనితీరు కోసం పిచ్చిపిచ్చి యాప్ లు.. వైసీపీ నేతల వేధింపులు... అధికారుల అర్థంపర్థం సమీక్షలతో అంగన్ వాడీ సిబ్బందిని ఈ ప్రభుత్వం వేపుకుతింటున్నది

టీడీపీప్రభుత్వం అంగన్ వాడీ సిబ్బంది పనితీరుకి సంబంధించి గతంలో ఒకే ఒక యాప్ ఏర్పాటుచేసి, వారి దైనందిన కార్యకలాపాలను దానిలో నమోదు చేయించేది. కానీ జగన్ రెడ్డి వచ్చాక పిచ్చిపిచ్చి యాప్ లన్నీ పెట్టి, వారికి పనిభారం పెంచాడు. అంగన్ వాడీ సిబ్బందిని స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వకుండా వారిపై వాలంటీర్లు, వైసీపీనేతల పెత్తనాన్ని రుద్దాడు. హనుమాయమ్మ అనే అంగన్ వాడీ హెల్పర్ ని వైసీపీనేత ట్రాక్టర్ తో తొక్కించి చంపితే నిందితుడిని ఈ ముఖ్య మంత్రి శిక్షించలేదు. కనీసం మృతురాలి కుటుంబాన్ని కూడా పరామర్శించలేదు. అంగన్ వాడీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేకపోతే సిబ్బందిని వేధించడం ఈ ముఖ్యమంత్రికి, ఈ ప్రభుత్వానికే చెల్లింది. మెనూ ఛార్జీలు, గ్యాస్ సిలిండర్ల బిల్లులు, కరెంట్ బిల్లుల తాలూకా సొమ్ము ఏవీ అంగన్ వాడీ కేంద్రాలకు ఈ ప్రభుత్వం చెల్లించడంలేదు. సిబ్బంది జీతాలు కూడా నెలనెలా సక్రమంగా ఇవ్వడం లేదు. ఈ విధంగా తమను జగన్ రెడ్డి వేధిస్తున్నాడన్న బాధతోనే మూడు రోజులుగా లక్షమంది అంగన్ వాడీ సిబ్బంది రోడ్లెక్కి రోదిస్తున్నారు. టీడీ పీ ప్రభుత్వంలో అంగన్ వాడీ సిబ్బందికి పెంచిన జీతాలు, కేంద్రాల నిర్వహణకు అందించిన నిధులు, సిబ్బందికి అందించిన సంక్షేమ పథకాలు తప్ప, జగన్ రెడ్డి హయాంలో వారికి పైసాలబ్ధి అందలేదు. అంగన్ వాడీ సిబ్బంది...ఆశావర్కర్లు.. సహా రాష్ట్రంలోని మహిళలందరూ జగన్ రెడ్డిని గద్దె దింపడానికి మహాశక్తుల్లా మారబోతున్నారు." అని ఆచంట సునీత హెచ్చరించారు.


rajadhanivartalu.com
9440662699



## డీప్‌ఫేక్ బారిన ప్రియాంకచోప్రా!



## మళ్లీ భర్త విఘ్నేశ్ శివన్ డ్కెరెక్షన్‌లో నయనతార!



## 'హనుమాన్' ట్రైలర్ తేదీ వచ్చేసింది!

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHANI CLASSIFIED Ad. Call

9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ ఐనవోలు 0863-2370444
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ 0863-2429299
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726
- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యంఎ. రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్ 9032990138
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్ మంగళగిరి 7999959999
- New Sneha Builders & Developers, Kurnool,AP 9440662699
- New Continental Park Hotel, Vijayawada 0866-6679999
- రవికాంత్ ఐటీ కన్సల్టింగ్ 9908188454
- వీడియో షూటింగ్ హరీష్ 9666643567
- యాన్అర్ఐ ఇన్సూరెన్స్ నవీన్ 6305479394
- గాలిసా రియల్ ఎస్టేట్ అమరావతి 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్ హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్ నవీన్ 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239 8143444459
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీసెస్ కంపెనీ మంగళగిరి 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి గుంటూరు జిల్లా 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోబ్స్ మాస్ట్ర 001-2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి 9959308664
- పొట్లబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ మంగళగిరి 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ 7793903754 digitalexponents.in
- నాని స్వీట్స్ మంగళగిరి 8374220220 9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్ ఇబ్రహీంపట్నం 9502727306
- ఇమ్మానుయేల్ చర్చ్ ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్ మంగళగిరి 0863-999999
- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికి పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్ విజయవాడ 985394613
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం ఐనవోలు చర్చ్ 8790878542
- Centuriaon University Rollavaka , AP 9840015963
- NOVOTEL VIJAYAWADA 0866-6688999
- Crystal Constructions GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment, Mangalagiri 9440662699
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి 08645-246878
- SPRITS Colleges Kadapa 9848664650
- Sri Venkateswara panbrokers Guntur 0863-2228628
- Bismilla Biryani Point Tadepalli 6300096288
- VIVA School Nambur 0866 668 8999
- K. Satyanarayana Murthy Advocate High Court of AP 9849332679
- Adarsha Educational Society Visakhapatnam 0891-287 4605
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada 09440 162256
- Khaleel Bhai Family Restaurent Guntur 855087555
- Hotel Ilapuram Vijayawada 0866-2575251
- IVY Overseas Vijayawada 73375 55680
- AICA Events 9133133688
- Lemontree Premier Vijayawada 0866-6919999
- Manipal Hospitals Vijayawada 0866-2469700
- Christian Rights Protection Service of India Vijayawada 79897 88645
- REDEFINE HR CHENNAI 9440 63553
- Eurekha Child An AID India Initiative Chennai 89398 20480
- Rushad Opticals Mangalagiri 99667 87654
- Madeena Trading Company Vijayawada 9000628426


Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan